# విజయం మీదే

డా॥ బి.వి.పట్టాభిరామ్ Ph. D

ఎమెస్కో

# విజయంవైపు అడుగులు


1. విజయం మీకోసం ఎదురుచూస్తోంది .... 9
2. మీ ఐ.క్యూ ఎలా వుంది? .... 12
3. మానసిక ఆనందమే మహాభాగ్యం! .... 19
4. మెదడుకి పదును .... 25
5. అపజయాలన్నీ అవకాశాలే! .... 29
6. విజేతలు పారిపోరు! పారిపోయేవారిని విజయం వరించదు! .... 34
7. అతి సిగ్గు కూడా అపాయమే! .... 40
8. స్వీయగౌరవం .... 46
9. ఆసక్తి ఉంటే ఆ శక్తి సంపాదించవచ్చు .... 55
10. జ్ఞాపకశక్తి .... 58
11. ఏకాగ్రత .... 67
12. మీరు అంతర్ముఖులా? బహిర్ముఖులా? .... 73
13. మీ హీరో/ హీరోయిన్ మీరే! .... 80
14. మూఢ నమ్మకాలకు గుడ్‌బై చెప్పండి .... 89
15. మీరూ – మీ మూఢనమ్మకాలు – ప్రశ్నావళి .... 95
16. బాబోయ్! బాణామతి .... 102
17. ఉపాయంతో విజయాన్ని సాధించండి! .... 107
18. మొహమాటానికి మారుపేరు – జంటిల్మన్ సిండ్రోమ్ .... 115
19. మైండ్‌ని కండీషన్ చేసుకోండి .... 122
20. సభా సామ్రాట్ కావాలనుకుంటున్నారా? .... 127
21. సంభాషణ కూడా ఒక కళే! .... 132
22. మీరూ – మీ పబ్లిక్ రిలేషన్స్! .... 136
23. వాయిదాల వ్యాధి .... 141

24. కాంపిటీషన్ మంచిదే.. కానీ! .... 144
25. చదువు కూడా ఒక హాబీయే! .... 148
26. అలవాట్లు - అగచాట్లు! .... 152
27. టైమ్ మేనేజ్‌మెంట్ .... 158
28. మూడ్ మేనేజ్‌మెంట్ .... 165
29. మీరూ - మీ స్నేహం .... 172
30. పనిపట్ల మీ వైఖరి .... 180
31. వయసుతో వచ్చే ప్రశ్నలకు, విజ్ఞానంతో సమాధానం చెప్పండి! .... 186
32. నత్తి నయమవుతుంది! .... 191
33. భయం - అభయం .... 194
34. మీరు ఇంకా పక్కలు తడుపుతున్నారా? .... 202
35. రక్షణోపాయాలు - రక్షణతంత్రాలు .... 205
36. మీరూ - మీ కాంప్లెక్సులు .... 211
37. యవ్వనంలో వేధించే కాంప్లెక్సులు .... 217
38. మీరూ - మీ బరువు .... 222
39. ప్రమాదాలు - ప్రథమ చికిత్స .... 229
40. రిలాక్స్ - రిలాక్స్! .... 236

# 1. విజయం మీ కోసం ఎదురుచూస్తుంది

ఆధునిక పరిసరాలను కనిపెట్టిన శాస్త్రజ్ఞులు, నోబెల్ బహుమతి నందుకున్న అధికశాతం మేధావులు అమెరికాలో పుట్టినవారే. దానికి కారణం అక్కడ పరిసరాల ప్రభావమే తప్ప, అమెరికాలో పుట్టడం కాదు. ఇప్పుడు మనదేశంలో కూడా అభివృద్ధి చెందిన దేశాలలో లభ్యమయ్యే అన్ని సదుపాయాలూ ఉన్నాయి. విద్యాబోధనలో ఎన్నో మార్పులు వచ్చాయి. కంప్యూటరు యుగంలో అడుగు పెట్టాం. సృజనాత్మకత ఉన్నవారికి సృష్టినంతా గుప్పిట్లో బంధింపగలిగేంతటి అవకాశాలు అనేకమున్నాయి. కాబట్టి మన యువతరం క్షణం ఆలస్యం చేయకుండా ముందుకు సాగాలి. పట్టుదలతో శ్రమించాలి. మనదేశంలో జన్మించిన ఎందరో ఆ విధంగా కష్టపడి ఈనాడు విదేశాల్లో అత్యున్నత పదవుల్లో ఉన్నారు.

విజ్ఞానానికి వారసులం అని విర్రవీగే విదేశీయులను సైతం ఈనాడు మన మేధావులు శాసించగలిగే స్థితిలో ఉన్నారు. అక్కడ జన్మించిన మన భారతీయులు, అక్కడి వాతావరణంలో పెరిగి, సహజసిద్ధమైన భారతీయ మేధస్సుని జతచేసి అనూహ్యమైన రీతిలో అద్భుతాలు సృష్టిస్తున్నారు. అతి చిన్న వయసులో మెడిసిన్ పూర్తిచేసి అమెరికన్లనే ఆశ్చర్యపరిచినవారూ, కాలిక్యులేటర్లను సైతం కలవరపరిచేంతటి అద్భుత గణిత శాస్త్రజ్ఞులు ఈనాడు విదేశీయులను విస్మయ పరుస్తున్నారు. దీనికి కారణం... స్వయంకృషి, స్వయం మేధా గుర్తింపు, తగిన పరిశ్రమతో పాటు అపారమైన ఆత్మ విశ్వాసం.

ఈ గ్రంథం యువతీ యువకుల కొరకు ఉద్దేశించబడింది. ఇంతవరకు మీరు సమస్యలను నెట్టుకుంటూ వచ్చారు. దానికి మీ తల్లిదండ్రులు, లేదా సంరక్షకులు ప్రతి విషయంలో సూచనలిచ్చారు. ఇప్పుడు మీరు పెద్దవారయ్యారు. మీ జీవితంలో ఒక కొత్త చాప్టరు ఇది. ఈ చాప్టరు చాలా అందమైన గులాబి పువ్వులాంటిది. చూపరులను ఆకర్షిస్తుంది. అనిర్వచనీయమైన ఆహ్లాదం కలుగజేస్తుంది. పరిమళాన్ని గుబాళిస్తుంది. ఏ మాత్రం అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా ఆ పువ్వుని పట్టుకున్నా చేతిలో ముళ్ళు దిగక మానవు. ఈ అధ్యాయం కూడా అలాంటిదే. సహజంగా మన దేశంలో యువతీ యువకులకు వచ్చే సెక్స్‌పరమైన అనుమానాలకు తల్లిదండ్రులు సమాధానం చెప్పరు.

దానికి వారి మధ్య చెప్పలేనంత దూరం ఉంది. ఇంకా కూతురికి తల్లి కొన్ని చెప్తుంది కానీ, తండ్రికి కొడుకుతో ఇటువంటివి చర్చించేంత చనువు లేదు. తమ పిల్లలు ఎంతో బుద్ధిగా ఉండాలనే కోరికతో సెక్స్‌పరమైన జాగ్రత్తలు కూడా చెప్పలేని దుస్థితి ఉంది. ఇలాంటి సమయంలో ఒక చెడు స్నేహితుడి సలహాలను పాటించి పాడవవచ్చు, లేనిపోని భయాలను సృష్టించుకోవచ్చు. అటువంటి అనుమానాలను తీర్చే గైడ్ ఇది.

రంగురంగుల సీతాకోకచిలుక, సృష్టిలో ఏ డిజైనరు సృష్టించలేనన్ని డిజైన్లతో, మన కళ్ళకు విందుచేస్తూ ఎగరటం మనం చూస్తున్నాం. అయితే ఇదే సీతాకోకచిలుకకు జుగుప్సాకరమైన గొంగళి పూర్వరూపం అని కూడా మనకు తెలుసు. గొంగళిగా ఉన్నప్పుడు ఆ దశను నిగ్రహంతో అనుభవించింది. చివరకు ముళ్ళను తానే విదిలించుకొని అందమైన రెక్కలతో ఆకాశంలోకి ఎగిరింది. అదే విధంగా ఈ పుస్తకంలో యువతరం అనుభవించే అనేక సమస్యలను, కాంప్లెక్సులను చదివి, గొంగళిలా వాటిని విదిలించుకొని, విడిపించుకొని, విజయసాధనకై విజృంభించండి.

చివరగా మరో రహస్యం... మీరు విజయం కొరకు ఎదురు చూడనవసరం లేదు. విజయమే మీ కొరకు ఎంతో కాలంగా ఎదురుచూస్తుంది. మరిక ఆలస్యం దేనికీ? విజయం అందుకోండి. విజయం మీదే.

## విజయం మీకోసం ఎదురుచూస్తోంది?

కోడిపిల్ల స్వయంకృషితో గుడ్డును పగలకొట్టుకుని ప్రపంచంలో అడుగుపెడుతుంది. రాయిలాంటి మామిడిటెంకను చీల్చుకుని మొక్క బయటకు వస్తుంది. కోతి ప్రసవిస్తున్నప్పుడు తల్లి గర్భం నుండి సగం బయటకు వచ్చిన కోతిపిల్ల తన చేతులతో తల్లి కాళ్ళను పట్టుకొని తల్లి ప్రయత్నానికి సహకరిస్తూ బయటపడుతుంది. ఈ భూప్రపంచంలో ఎన్నో జీవరాసులు పుట్టే సమయంలో తల్లిని ఇబ్బంది పెట్టవు. ప్రసవం సమయంలో ఏ జీవికి రెండో మనిషి సహాయం అవసరం లేదు. మంత్రసానుల అవసరం అసలేలేదు.

కానీ మనిషి మాత్రం వీటికి భిన్నం. తల్లిని యమయాతనకు గురిచేసి ప్రపంచంలో అడుగుపెడ్తాడు. తల్లి ఆలనాపాలనలో పదేళ్ళు పెరుగుతాడు. తరువాత చుట్టూ సమాజాన్ని చూసి అనేక విషయాలు తెలుసుకుంటాడు. ఆ విధంగా తెలుసుకోవాల్సిన బాధ్యత కూడా ఉంది. 16 ఏళ్ళు వచ్చేసరికి యవ్వనంలో అడుగుపెడతాడు. అక్కడి నుండి తానే కష్టపడి పైకి రావాలి.